# మారుతున్న కాలం మారలేని మనుషులు

బామతి మణిశాస్త్రి



**స్కూలు** వాతావరణం మహోల్లాసంతో నిండిపోయింది. ఎక్కడ చూసినా సందడే! ఎవరిలో చూసినా ఏదో ఉత్సాహమే. పని ఉన్నా లేకపోయినా ఎవరి మట్టుకు వాళ్ళే ఏదో హడావిడిగా తిరిగేస్తున్నారు. కుర్చీలు జరిపేవాళ్ళు, రంగుకాయితా అంటించేవాళ్లూ, స్టేజి అలంకరణలో మునిగి పోయినవాళ్ళూ ముగ్గులు పెట్టే వాళ్ళూ, రంగులు పూసుకునే వాళ్లూ, రంగులు వేయించు కుంటున్నవాళ్లూ ఎవరికీ ఊపిరి సలపడంలేదు పనితో. సాంస్కృతి కోత్సవాల ప్రారంభ దినం మరి!

హాల్లో స్కూలు పిల్లలు చేసిన చేతిపనుల ఎగ్జిబిషను-ఎరేంజ్‌మెంట్సుతో ఎంతో బిజీగా ఉంది కుట్టుటీచరు. గోడలకి తగిలించాల్సినవి తగిలించి మిగిలినవి టేబుల్సు మీద తెల్లని బట్ట పరచి వాటి మీద అందంగా పేర్చింది. మధ్య మధ్య పూలు అమర్చింది. అక్కడక్కడ నేల మీద రంగు రంగుల రంగోళీలు పెట్టింది. ప్రవేశద్వారానికి ఆకుపచ్చని రిబ్బను కట్టి అక్కడే ట్రేలో ఒక కత్తెర పెట్టి అంతా పూర్తయిందనుకునే సరికి ముఖ్య అతిధి రానే వచ్చారు. హెడ్ మిస్ట్రెస్, మరికొందరు వెంటరాగా, రిబ్బను కత్తిరించడం లోపలకి ప్రవేశించడం అయింది. పిల్లలు తయారు చేసిన వస్తువుల నొక్కొక్కటే చూస్తూ వాళ్ళ పనివాడితనాన్ని మెచ్చు కుంటున్నారాయన. చుట్టూ బోలెడు మంది ఉన్నారు. ధాన్యం గింజలతో చేసిన రధాన్ని చూసి ఏదో అడిగారాయన. అంతవరకూ తల వంచుకుని పర ధ్యానంగా నించున్న కుట్టుటీచరు సమాధానం చెప్తూ తల ఎత్తింది.

ఎదురుగా ముఖ్య అతిది-ప్రక్కగా పరిచయం ఉన్న మొహం. జుట్టు నెరిసి, వృద్ధాప్యం కొట్టొచ్చినటు కనిపిస్తున్నా ఆంతపోల్చుకోలేనంతగా ఏం మారిపోలేదు ఆమొహం.

సమాధానం ఎలా పూర్తిచేసిందో ఆవిడకే తెలియదు. ఆవిడ ముఖంలో మారిన రంగులు ఆ వ్యక్తి కంట పడ్డాయో లేదో కాని చుట్టూ ఉన్న వాళ్ళకి మాత్రం ఏమీ తెలియదు· అతనిలోనూ అశాంతి రేగింది. కార్యక్రమాలు ఏం జరుగుతున్నాయో కూడా అర్ధం కాలేదు తరవాత.

"ఒక్కసారి మనం కలుసుకోవాలి. ఎక్కడికి రమ్మన్నావ్?" అని మాత్రం ఎలా వ్రాశాడో ఒక చీటీ అందచేశాడు హాలు విడిచే లోపలే. ఆవిడకి.

"రాత్రి పదయింది. లక్ష్మి కళ్ళు నిద్రతో మూతపడి పోతున్నాయి. ఉండుండి ఒక్కకునుకు తియ్యడం మళ్ళీ మెళుకువ తెచ్చుకుంటుండడం.

"ఎప్పుడూలేదుఇవాళ ఎందుకుచెప్మాఇంతాలస్యం అయింది? ఎట్లీస్ట్ ఆలస్యంగా వస్తున్నట్టు కబురు కూడా లేదు. లక్ష్మి మనస్సు పరి పరివిధాల పోతోంది.

'తోవలో ఏ ఏక్సిడెంటైనా అవలేదు కదా? ఛీ అలా అయివుండదు స్కూటరు పాడైందేమో. లేకపోతే ఏదైనా అర్జంటు కేసై ఉంటుంది." తనని తనే సమాధాన పెట్టుకో ప్రయత్నిస్తోంది. ఇలా ఆలోచనలతో సతమత మౌతుండగానే గడియారం పదకొండు కొట్టింది; వీధి గుమ్మంలో స్కూటరు ఆగిన చప్పుడు. మధుసూధన్ తలుపు కొట్టడమూను.

'అయామ్ వెరీసారీ లక్ష్మి! ఎవరో ఫ్రెండ్స్ వచ్చి కూర్చుంటే అలాగే ఆలస్యం అయిపోయింది' లోపలికి వస్తూనే మధుఎపాలజీ.

లక్ష్మి మధుల దాంపత్యం కంటే అన్యోన్యమైనది ఇంకోటి ఉండదనుకుంటారు వాళ్ళని తెలిసిన వాళ్ళంతా ముఖ్యంగా లక్ష్మికి మధు అంటే వల్లమాలిన ప్రేమ. ఇరవై నాలుగ్గంటలూ అతను తనముందే ఉంటే బాగుండునను కుంటుంది. హాస్టల్లో ఉండి చదువుకున్న మధుకి మొదటినించీ తన పని తనుచేసుకోవడం అలవాటు. కాని లక్ష్మి వచ్చాక తను చేసుకుందామని అతను అనుకున్నా వప్పుకోదావిడ. ఆయన నోట్లోంచి 'లక్ష్మి' అన్న పిలుపు ఇంకా పూర్తవకుండానే అక్కడ వాలుతుంది. అన్నం దగ్గర మరీమరీ బ్రతిమాలి వడ్డిస్తుంది. ఆవిడ పుట్టింటికి వెళ్తే మొగుడికి దూరం అయిపోతానని భయం. అలా వెళ్ళడంకూడా తగ్గించేసింది. ఎప్పుడైనా అర్జంటు కేసంటూ మధు ప్రక్క ఊరు ఏదైనా వెళ్తుంటే లక్ష్మికి కోపం, ఏడుపు విసుగు-ఎంత బాధ పడిపోతుందో.

"నేను ఇంతగా మీవెంట పడతాను. మీ రేతే? మీరు మీపని-అంతే కాని నేను చూపించే ప్రేమలో వెయ్యోవంతు కూడా మీకునా మీద లేదేమో!" అని లక్ష్మి అన్నప్పుడంతా,

"ఎందుకులేదు లక్ష్మి నువ్వు నావైఫ్ అవడం నిజంగా ఎంత అదృష్టమో. నామీద ప్రేమలేదని ఎలా అనగలవ్? నేను డిమాన్స్ట్రేటివ్ కాదంతే" అంటాడు మధు.

"చూడండి నిన్నట్లా మళ్ళీ ఇవాళ కూడా ఆలస్యం చెయ్యగలరు. తొందరగా వచ్చేయండి"...మర్నాడు పొద్దున్న స్కూటర్ స్టార్ట్ చేసిన మధుని హెచ్చరించింది లక్ష్మి.

రాత్రిఎనిమిదైంది. ఇంక డిస్పెన్సరీ 'క్లోస్' చేసేద్దామని కాంపౌండర్ తలుపులు వేస్తుంటే ఫోను "మళ్ళీ ఫీవర్ హండ్రెడ్ అండ్ ఫైవ్ రీచ్అయింది డాక్టర్ ఇఫ్ యు డోంట్ మైండ్ ఒక్కసారి రాగలరా?" అవతలినించి ఎవరో అనడంతో మెడిసన్ చెస్ట్ తీసుకుని వెంటనే బయలుదేరాడు మధు'

"సబిత ఒంటిమీద తెలివిలేకుండా పడి ఉంది. మొహంలో ఏదోబాధ పిలుస్తే నూతిలోంచి వచ్చినట్లు" ఊఁ' అని మాత్రం అంటోంది. ఉండుండి మూలుగు. పరిస్థితి చూసిన మధు ఇంక ఒక్కక్షణం ఆలస్యం చెయ్యకుండా ఏవేవో మందులు పేర్లు రాసి అవి వెంటనే తెప్పించమని తల మీద అయిస్ పెట్టే ఏర్పాట్లు చేశాడు. ఇంజక్షను ఇచ్చాడు. పల్స్ చూస్తున్నాడు. వుండుండి. అతని మనస్సు పూర్తిగా ఆరోగి కోల్కోవడం గురించే ఆలోచిస్తోంది. మరో ఆలోచనంటూ రావడం లేదు. లక్ష్మి చెప్పిన మాటలు అస్సలు గుర్తులేవు ఆక్షణంలో. పరిస్థితి అలాంటిది. టెంపరేచర్ తగ్గుముఖం పట్టి ఇంక పరవాలేదు అనిపించే సరికి తెల్లవారు ఝాము నాలుగైంది. వద్దంటున్నా వినకుండా సబిత హజ్బెండ్ మూర్తి ఇచ్చిన కాఫీ తాగి కుర్చీలోంచి లేచాడు మధు. స్కూటర్ దగ్గరకు వచ్చిన మధు జేబులో ఏదో కవరు దోపాడు మూర్తి. "మీ మేలు మరిచిపోలేను డాక్టర్ గారూ!" చేతులు జోడించాడు.

"ఇట్సాల్ రైట్. నేచేసిందేముంది నా డ్యూటీ తప్పిస్తే మీ అదృష్టం బావుంది, ఆవిడ కళ్ళు తెరిచారు. రాత్రి చూసినప్పుడైతే నాకూ అనుమానమే." స్కూటర్ స్టార్ట్ అయింది.

లక్ష్మి మొహంలో కోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. తలుపు తీసిందేకాని మొగుడ్ని పలకరించలేదు కూడా. గబగబా వెళ్ళి మొహం మీంచీ కప్పుకు పడుకుంది. అంతవరకూ లేని నిద్ర అప్పుడు ముంచుకొస్తోంది మధుకి. దానికి తోడు అలసట. పరిస్థితి రెండు ముక్కల్లో చెప్పాడేకాని లక్ష్మిని బతిమాలుతూ కూచోలేకపోయాడు. మళ్ళీ ఏడున్నర వరకూ ఈలోకాన్ని మరిచిపోయినట్లు నిద్రపోయాడు.

"అంతకోపం అయితే ఎలా లక్ష్మి? డాక్టరు వృత్తే అంత. రాత్రి తెల్లవార్లూ అంత కష్టపడినందుకు ఆ పేషెంట్ బతకడం-ఆసంతుష్టి కంటే ఇంకేం కావాలి. చెప్పు? చూడు దాని ఫలితం" అంటూ రాత్రి మూర్తి ఇచ్చిన కవరులోని మూడు వందల రూపాయలూ లక్ష్మి చేతిలో పెట్టాడు మధు తనని దగ్గిరకి తీసుకుని తియ్యగా నాలుగు మాటలు చెప్పేసరికి లక్ష్మి కోపం అంతా మంచులా కరిగిపోయింది.


# PASUTONE
*(Cattle Conditioner)*



**DOMESTO [P] Ltd.**
CITY PHARMA DISTRIBUTORS,
Grams : CITYPHARMA
Phone: 6784
*Ramgopal Street.*
VIJAYAWADA-1
Phone : 46047
PHARMA TRADERS
*Kandaswami Street, Sultan Bazar*
HYDERABAD

*With the Best Compliments from*
PHONE : 77 (H. JUNCTION)

# SREE KRISHNA PAPER MILLS
*Manufacturers of Craft Wraping and Corrugated Papers*

SERI NARASANNA PALEM
VEERAVALLI POST
*Krishna District* (A. P.)

సబితకు జ్వరం పూర్తిగా తగ్గేసరికి పది రోజులు పట్టింది. ఆ తరవాత కూడా ఆవిడకి బలహీనతే మరీ ఎక్కువగా ఉందంటూ మూర్తి ప్రతిరోజూ తీసుకు వెళ్ళేవాడు మధుని తన ఇంటికి అంతకు ముందు నించీ పరిచయం ఉన్నా, సబిత అనారోగ్యం మధుని వాళ్ళ కుటుంబానికి చాలా దగ్గర చేసింది. నాలుగు రోజులు కనిపించక పోయేసరికి.

డాక్టర్‌గారు మమ్మల్ని మధ్య పూర్తిగా మర్చిపోయినట్టున్నారు' అంటుంది సబిత.

సబిత అపురూపసుందరి కాదు. తెల్లని తెలుపు కాకపోయినా తెలుపులోనే లెక్క. మరీ పొడగరీ కాదు; అంత సన్నంగాకూడా ఉండదు. కాని సబితలో ఏదో ఆకర్షణ— ఆ కళ్ళల్లో, నడకలో నవ్వులో —నిర్వచించడం కష్టం, చాలా సెక్సీగా ఉంటుందంటారు. ఆవిడని చూసిన మగవాళ్ళు ఛార్మింగ్ లేడీ అంటారు అంతా. మధుకూడా. అలాగే అనుకుంటాడు.

ఎప్పుడూ నవ్వు మొహంతో ఉండే సబిత ఎంతో నాజూగ్గా మాట్లాడుతుంది మధు వచ్చినప్పుడంతా రకరకాల ఫలహారాలు చేసి పెడుతుంది. "మా ఆవిడ కుకింగ్‌లో ఎక్స్‌పర్ట్ డాక్" అంటుంటాడు. మూర్తి మధు ఆ ఫలహారాల్ని మెచ్చుకున్నప్పుడంతా, రాను రాను మధుకి మూర్తి ఇంట్లో చనువు ఎక్కువయింది.

"మావారు కేంప్ వెళ్ళారని పూర్తిగా చిరు కన్ను వేశారే డాక్టరుగారు మా మీద" అంటూ ఫోను చేస్తుంది. సబిత ఒక్కనాడు మధు అటు వెళ్ళకపోతే.

"మూర్తిగారు లేరు కదా అని రాలేదండీ" నవ్వుతూ మధు సమాధానం.

'మీలా మూర్తిగారు తప్పిస్తే మే మెవరం మీ కక్కర్లేదన్నమాట' సబిత ఛలోక్తి.

డాక్టర్ మధుసూధన్‌కి క్రమంగా ఆ వూళ్ళోనే కాకుండా చుట్టు పక్కల పల్లెల్లో కూడా 'మంచి హస్తవాసి' ఉన్న డాక్టరు, అని మంచిపేరు వచ్చింది. ప్రాక్టీసు ఎక్కువవుతోంది. ఊపిరి సలపని పని.

రాత్రి పగలు తన దగరే ఉన్నా తనివి తీరని లక్ష్మికి మధుతో గడిపే క్షణాలే అపురూపం అవుతున్నాయి.

"అంత మరీ తిండీ తిప్పలూ లేకుండా ఆస్పత్రి, పేషెంట్లే జీవితంఅనుకుంటే ఆనక మీ ఆరోగ్యం సంగతి ఏంకాను?" అని లక్ష్మి

# ఆకలి ఆకలి ఎందరికో

ప॥ ఆకలి ఆకలి ఎందరికో
మరి ఆ మాటే తెలియదు కొందరికీ।

చింపిరి పాతలు ఎందరికో
చీనాంబరములు కొందరికి
గూడే ఉండదు ఎందరికో
మేడలు మిద్దెలు కొందరికీ॥

నిత్య అవసరాలే తీరవు ఎందరికో
అవసరమంటూ ఉండదు కొందరికి
అంతులేని దుఃఖము ఎందరికో
అక్కరలేని సుఖము కొందరికి

సాకీ : ఈ అందరితో — ఆ కొందరు
పాలు పంచుకో గలిగితే
మనసు కలుపుకో గలిగితే
ప్రపంచమంతా శుభోదయం
మనిషి బ్రతుకే కాదా సుఖమయం

—ఎల్. మాలకొండయ్య

అన్నప్పుడంతా మధు ఇచ్చేది ఒక్కటే సమాధానం—

"చూడు లక్ష్మీ! లోకంలో అన్నింటికంటే ముఖ్యమైంది డబ్బు. అది లేకపోతే పడే ఇబ్బందులు మధ్య తరగతి కుటుంబాల నించి వచ్చిన నాకూ నీకూ తెలుసు. డాక్టరు వృత్తిలో ఎంత కష్టపడితే అంత ఆర్జన. అంత పేరూను. ఒక్క ఏడాదో రెండేళ్ళో ఇలా కష్టపడితే చాలు 'ఎస్టాబ్లిష్' అవగలను. నేను కష్టపడుతున్నాను. ఆర్జిస్తున్నాను. అంటే ఎవరికోసం చెప్పు? నీ కోసం. మనకి పుట్టబోయే పిల్లల కోసమూను."

'ఆ మాటా నిజమే. కష్టపడకపోతే డబ్బెలా వస్తుంది?' అంటూ అప్పటి మటుకు సమాధానపడుతుంది లక్ష్మి. అయినాసరే రాత్రి తొమ్మిది దగ్గరౌతుంటే మొగుడికోసం ఎదురు చూడ్డం అదో అలవాటు లక్ష్మికి. ఎదురుచూసి చూసి ప్రాణం విసుగెత్తిపోతుంది. "ఇంక ఎంత బతిమాలినా ఆయనతో మాట్లాడకూడదు ఈవాళ" అనుకుంటుంది. మధు వచ్చేసరికి మూతి ముడుచుకు కూర్చుంటుంది; అతను ఏమడిగినా సమాధానం చెప్పదు.

"కోపంగా వుంటే మరీ బావుంటావు సుమా నువ్వు!" అంటూ మధు గడ్డంకింద చెయ్యి పెట్టి తనవైపు మొహంతిప్పుకోగానే ఆస్పర్శే చాలు లక్ష్మి కోపంమీద చల్లని నీళ్ళు చల్లేందుకు. మధే తన ప్రాణం. తన మధు తన దగ్గరుంటే చాలు ఇంక ఈ ప్రపంచంలో ఏమీ అక్కర్లేదు లక్ష్మికి. మధు పేరు తల్చుకుంటేనే చాలు మనసంతా ఏవో తీయని అనుభూతులతో నిండిపోతుంది. కాపరానికి వచ్చినప్పటినించీ మధు కోసమే తను బ్రతుకుతోంది; మధు అభిరుచులే తనవీను. తనకి ఇష్టమైన వంటలంటూ వేరే లేవు; మధు ఇష్టాలే తనవి. లక్ష్మి ఊపిరిలోను, హృదయంలోను మధు తప్పితే ఇంకేమీలేదు. అదొక పిచ్చి ప్రేమ. అందుకే మధుతో మాట్లాడకుండా ఎక్కువసేపు ఉండలేదు. అతని చిరునవ్వు, తియ్యని మాటలే తనకోపాన్ని మంచులాగ కరిగించేస్తాయి. మధుకి తెలుసేమో ఆమెలోని ఆ బలహీనత.

ఒక ప్రక్క పని ఒత్తిడి ఎక్కువౌతోంది మధుకి. ఇంకొక ప్రక్క చూస్తే లక్ష్మి చిరుకోపం, బతిమాలడాలు ఇంచుమించుగా నిత్యకృత్యం అయిపోతున్నాయి. ఆస్పత్రిలో పని చేసి చేసి అలసిపోయి వచ్చిన మనిషికి ఇంటికి రాగానే ఈ కోపతాపాలు చల్లబరిచే ఓపిక తగ్గిపోతోంది. అతనిలో కూడా క్రమంగా విసుగు చోటు చేసుకుంటోంది.

"ఇంటికి రాగానే సరదాగా హాయిగా ఉండనివ్వకుండా ప్రతిరోజూ ఈ భాగోతం ఏమిటి లక్ష్మీ? నాకుకూడా ప్రాణం విసుగెత్తిపోతోంది సుమా!" అని మధు అంటే.

"ఇంత మాత్రానికే ప్రాణం విసిగెత్తిపోతోందే మీకు, మరి రోజంతా మీ కోసం ఎదురు చూసి చూసి నా ప్రాణం ఎంత విసుగెత్తిపోతుందో ఆలోచించారా?" అని లక్ష్మి అనడం ఇలా మాటకిమాట రావడం తరుచుగా జరుగుతోంది. ఎవరిమట్టుకు వాళ్ళ సమాధానం సమంజసంగానే కనిపిస్తుంది. కాని రెండూ కలిసి చిలికి చిలికి గాలివాన అన్నట్టవుతోంది.

అటు మూర్తి కుటుంబంతో డాక్టరుగారికి అనుబంధం పెరుగుతోంది. ఒక్కొక్కసారి "మీరిద్దరూ మాట్లాడుతుండండి; నే నిప్పుడే వస్తాను" అంటూ మూర్తి సబిత, మధులని వదిలి ఎక్కడికో వెళ్తుండడం. "ఇవాళ మా సబిత పుట్టిన రోజు" అనో లేకపోతే 'వెడ్డింగ్ ఏనివర్సరీ' అనో "మీ కోసం స్పెషల్ డిష్ చేసింది మా సబిత. వచ్చి టేస్ట్ చెయ్యకపోతే ఎలా?" అనో ఏదో ఒక వంకతో మూర్తి తరుచుగా మధుని తన ఇంటికి తీసుకు వెళ్ళడం పరిపాటైపోయింది. రాత్రి డిస్పెన్సరీ పని ముగిసేకొని వాళ్ళింటికి వెళ్ళే తీరిక మధుకి లేదు. అందుకని ఎప్పుడూ అతను రాత్రి ఏ తొమ్మిదింటికో వెళ్ళడం మూర్తి ఇంటికి - సరదాగా పదకొండు, పన్నెండింటి వరకూ కబుర్లు చెప్పుకోవడం. లేకపోతే రమ్మీ ఆడుకోవడం. ఇంటికి ఏ నిశరాత్రో చేరుకుని "నాకు ఆకలిలేదు. నువ్వు తిని పడుకో లక్ష్మీ" అంటూ మంచం ఎక్కడం సాధారణంగా జరుగుతోంది. మధులో క్రమంగా మార్పు వస్తోంది. తన ఇంట్లో దొరకని శాంతి సౌఖ్యాలని సబిత ఇస్తోంది; అందుకే మధుకి ఇప్పుడు సబితని కలవడం, కబుర్లు చెప్పుకోవడం దైనందినమైపోయింది. ఒక్కరోజు అక్కడికి వెళ్ళకపోతే ఏదో వెలితి ఫీలౌతాడు.

తనభర్త తనని ఎవాయిడ్ చేస్తున్నాడనీ. తన మీద అతనికి మోజు తీరిపోయిందనీ ఏవేవో పిచ్చిపిచ్చి ఆలోచనలు లక్ష్మిలో పెరుగుతూ వచ్చాయి. దీనికి తోడు ఎవరో ఒకరు మధు సబితలని గురించి తన దగ్గర దురాలోచన వచ్చేటట్టు మాట్లాడం. లక్ష్మితో తనకి తెలియకుండానే ఆ మాటలమీద నమ్మకం అధికం కాజొచ్చింది. అలా తన మధుగురించి తను అనుకోవడం పొరపాటు అని తననితానే సమాధాన పరుచుకునే సరికి ఏ పక్కింటావిడో, ఏ పనిమనిషో తన మీద ఎక్కడలేని జాలినీ ఒలకబోస్తూ మధు తనకి చేస్తున్న అన్యాయాలన్నీ ఏకరువు పెడుతుంది. "ఎంత డాక్టరైతే మాత్రం పరాయి ఆడదానితో అర్ధరాత్రి కూర్చుని ఆ కబుర్లూ, ఆటలూ ఏమిటమ్మా


రిపబ్లిక్ దేశ శుభాకాంక్షలు

ఫోన్స్: ఆఫీసు : 76804
నివాసం : 61899

మీ ఆదాయానికి తగినంతగా జీవితభీమా చేసి ఆదాయంపన్ను అదా చేసుకోండి!

మీ జీవితభీమా సమస్యల పరిష్కారానికి ఎలాంటి సలహా సహకారాలు అవసరమైనా —

కూరపాటి కృష్ణమూర్తి


డైరెక్ట్ ఏజంట్
జీవిత భీమా సంస్థ

జీవిత భీమా సేవా కేంద్రం.

విజయ్ మార్కెట్, సామారంగంచౌక్, విజయవాడ-1

విజయవాడ నడి బొడ్డున అందరకూ అందుబాటులో నెలకొల్పబడి ప్రతినిత్యం అనేకమంది పట్టాదారులకు సేవచేస్తున్న ప్రజాహిత సంస్థ

తెలియక డుగుతాను ? మా ఆయనంటుంటారులే అమూర్తికి పెళ్ళాందార అదో అర్జనలే అవి- ఆ ముదనష్టపాడు పెళ్ళాన్నమ్ముకుని కాని పోడు తిండి తాతేజస్సుకో. ఇంకో ఆడదాని కోసం ఇలాచెయ్యడం మీ ఆయనకి ఇదేం బుద్ధమ్మా ? నామాటవిని దివం ఉండగానేఇల్లు చక్కబెట్టుకోఅన్నట్లు ఇప్పుడే కట్టుదిట్టం చేసుకో మొగుణ్ని: ఆనక ఏమనుకున్నా లాభంలేదు" అంటూ ఏ అనుభవజ్ఞురాలో చాటుగా పిల్చి మరీ ఉద్బోధ చెయ్యటం-వీటన్నింటితో లక్ష్మి మనసులో గాలివానచెలరేగింది. లక్ష్మిమధుల మధ్య అఘాతం ఎక్కువ అయింది.




ఎదురింటి వాళ్ళబ్బాయి ఏదో లైబ్రరీలో పనిచేస్తున్నాడు. అతని ద్వారా ఎప్పుడైనా తెలుగు పుస్తకాలేవైనా తెప్పించుకుంటుంది లక్ష్మి. పిచ్చిఆలోచనలతో బుర్ర వేడెక్కిపోతుంటే మనసుని మరో వేపు మళ్ళించేందుకు ఈ మధ్యమరీ ఎక్కువగా చదువుతోంది. కథలూ, నవలలూను. చదివిన నవల ఎలా ఉందని అడిగితే ఆ ఎదుటింటి అబ్బాయితో తన అభిప్రాయం చెప్పడం—అదో కాలక్షేపం అవుతోంది. రెండుమూడుసార్లు ఆఫీసుకుండా పెందరాళే ఇంటికి వచ్చిన మధు కలిటవాళ్ళిద్దరూ మాట్లాడుకోవడం పడింది. ఆ క్షుర్రాణ్ణి సాగనంపి లక్ష్మి వచ్చేటంతలో లక్ష్మి తనని నిర్లక్ష్యం చేస్తోందని కూడా అతను అనుకున్నాడు. అతనితో ఆ బాతాకానీ, ఒద్దని హెచ్చరించాడు కూడా ఒకటిరెండుసార్లు. అయినా "నాకుమాత్రం ఇంకేం కాలక్షేపం ఉంది? అతనితో ఆ పుస్తకాల గురించిమాట్లాడినంత మాత్రాన్నే అంత కోపం దేనికి?" అని లక్ష్మి అనడం మధుని మరింత రెచ్చగొట్టింది.

నువ్వు పుస్తకాల గురించే మాట్లాడుతున్నావో మరి దేని గురించి మాట్లాడుతున్నావో నాకేం తెలుసు? వాడిని మరీ వదలలేక పోతున్నావు" అన్న మధు మాటలు లక్ష్మి మనసులో మాయనిగాయం చేశాయి. పౌరుషం ఒక్క ఊపున పైకి ఉబికింది.

"ఆ సవితతో అర్ధరాత్రి వరకూ మీరేం చేస్తున్నారో నేనెప్పుడైనా అడిగానా ? మీరలా ఉన్నారని అందరూ అలాగే ఉన్నారనుకోవడం మీ పొరపాటు. దాని వెంటపడి ఊరేగకపోతే ఆ ఉద్ధరింపేదో ఇంటికొచ్చి ఉద్ధరించలేరూ ?" ఘాటుగా అంది లక్ష్మి.

అంతే అసలేకోపంగాఉన్న మధుకి అగ్నిలో ఆజ్యం వేసినట్లయింది. లక్ష్మి మాటలు పూర్తవడం 'ఏం కూస్తున్నావ్' అంటూ సింహగర్జన చేస్తూ ఆవిడ చెంప అతను ఛెళ్ళుమనిపించడం అంతా ఒక్కక్షణంలో జరిగిపోయింది. కాని ఆ దెబ్బ తగిలింది ఆవిడ శరీరం మీద కాదు హృదయం మీద- అసలే గాయపడిబాధ పడుతున్న మనసు ఈ దెబ్బతో విరిగిముక్కలైంది. మర్నాడు తెల్లవారేసరికి ఆ ఇంట్లో మిగిలింది అతనొక్కడే. అతని మనసులో వచ్చింది పశ్చాత్తాపమో లేకపోతే ద్వేషం, అసూయలో ఎవరికీ తెలియదు.

నాలుగురోజులు గడిచేసరికి ఆ వీధిలోను ఊళ్ళోను కూడా లక్ష్మిని తలవని వాళ్ళులేరేమో. మొన్న మొన్నటి వరకూ మదుసవితల సంబంధాన్ని గురించి మాట్లాడిన ఆ నోళ్ళే ఈనాడు లక్ష్మిని గురించి కూడా అలాగే ఉంటారు. ఎవడితోనో లేచిపోయిందని, ఎదుటింటి కుర్రాడే ఎక్కడో పెట్టి పోషిస్తున్నాడని ఏవేవో పుకార్లు పుట్టించివుంటారు. అని అని చివరికి కొన్నాళ్ళకి నోళ్ళునొప్పొచ్చి, ఆవిడ విషయమే మరచి పోయి ఉంటారు.

ఒకప్పుడు గమ్యం ఏమిటో తెలియకుండా ప్రయాణం చేస్తున్న లక్ష్మికి గమ్యం చివరకు ఇలావుంటుందని ఆనాడు తెలియలేదు. లేమిలో పుట్టిన లక్ష్మికి ఇల్లు నిండిన సంపదవచ్చేసరికి బ్రతుకు ఖాళీఅయింది. పదిమందికిపెట్టి పోషించగల శక్తి ఉండాల్సిన ఆవిడదే పరాధీనపు బతుకైంది. పిల్లలుంటే లక్ష్మి ఏం చేసిఉండేది ?

డాక్టర్ కృపావతి పెట్టినభిక్షే ఇప్పుడీ కుట్టు టీచరు ఉద్యోగం తనకు. స్కూల్లోతోటి టీచర్లూ తన గురించి రకరకాలు అనుకోవడం తన చెవిని ఎన్నో సార్లుపడింది. కాని లక్ష్మి మనసిప్పుడు రాయి. ఆమె హృదయం స్పందన కోల్పోయింది.

"ఏటి తల్లి అప్పుడే నెగిసిపోయినావీపేల" అంటూ వచ్చిన సూరప్పడి మాటలతో తలతో తిరుగుతున్న సినిమారీళ్ళని బందీచేసి మళ్ళీ ఈ లోకంలోకి వచ్చింది లక్ష్మి.

"చూడుతాతా ! ఏమిటి ఒడ్డున ఉన్నరహదారి బంగళాలో నిన్న హైదరాబాదు నించి వచ్చిన ఆఫీసరుగారితో వచ్చిన ఫ్రెండు ఎవరని అడిగి ఈ చీటీ ఆయనకి ఇచ్చిరాగలవా? అమ్మగారు లేచేసరికింకా ఓ గంటపడుతుంది కదా?" అంటూ లక్ష్మి చేతిలో పెట్టినకాయితం వైపు, లక్ష్మివైపు కొంచెం వింతగా చూసి మాట్లాడకుండా అక్కడనించి కదిలాడు సూరప్పడు. అతని మనసులో ఆలోచనలేమిటో మరి ! చదువుకున్న తోటి టీచర్లకంటే చదువులేని సూరప్పడి హృదయమే మెత్తనిది.

"ఎక్కడుంటున్నారు? సవితఎలాఉంది ? ఎంతమంది పిల్లలు? ఏం చేస్తున్నారువాళ్ళంతా. మరి మూర్తిగారేమయ్యాడు? ఈ ఆఫీసరుతో మీకేం సంబంధం? మూర్తిలాంటి ఫ్రెండేనా" ఎన్నో ప్రశ్నలు—సందేహాలు నివృత్తి చేసుకోవాలని మనస్సొకసారి ఆతృత పడినా, అది క్షణమాత్రమే ఆమెలో.

"మళ్ళీ ఆబలహీనతకి నన్ను దాసురాలిని చేయకుతండ్రీ" అని భగవంతుడిని మనసారా ప్రార్థించింది లక్ష్మి.

ఆశతో ఎదురుచూస్తున్న సమాధానం రానే వచ్చింది. ఆ రాత్రి మధుకి కూడా ఆలోచనలతోనే గడిచిపోయింది. ఆతృతగా ఉత్తరం విప్పి చదువుకున్నాడు.

"గాలివాన వచ్చింది. భీభత్సం చేసివదిలింది. నేలకొరిగిన చెట్టు జీవాన్ని కోల్పోయింది. రాట పెట్టినా మోడే మిగిలింది. నీళ్లు పోసినా చిగురించలేదిది.

లక్ష్మి"

ఆకాశం ఎత్తున లేచిన ఆశలు నేలకూలాయి. చేతికందిందనుకున్న వస్తువు తనదికాకుండా పోయింది. ఇతవయ్యేళ్ళు అలాగే గడిచిపోయాయి, ఈనాటికైనా తనమనసు మీదపన్నీరు చిలికిస్తుందనుకున్న మధుకి మిగిలింది చుట్టూ ఉన్న శూన్యమే.